శ్రీమతి సరస్వతి భట్టార్ గారు, వర్జీనియా రాష్ట్రంలోని
హౌస్టన్ నగర వాసి. అక్కడి వీ.ఏ. మెడికల్ హాస్పిటల్ లో
జెరియాట్రిక్స్ విభాగానికి అధిపతిగా పనిచేస్తున్నారు.
ఎంతో పని ఒత్తిడి కల బాధ్యతాయుత మయిన పదవిని
పోషిస్తూ కూడా, తీరిక సమయం చిక్కగానే మన
సంగీతానికి, మన భాషకు ఆవిడ చేస్తున్న ఈ సేవ
చిరస్మరణీయం.

శ్రీమతి సరస్వతి భట్టార్ గారు పంపించిన ఒక లలిత
సంగీతికా ముత్యం ఇక్కడ చూడండి. ఈ పాట శ్రీమతి
బాలసరస్వతిగారి గాత్రంతో జీవం పోసుకున్నది అని
ఆవిడ తెలియచేస్తున్నారు.

ఈ ఆణి ముత్యాలు ఇక్కడ ప్రచురించటానికి నాకు
అవకాశ మిచ్చినందుకు ఆవిడకు హృదయపూర్వక
ధన్యవాదాలతో...

# నల్లని వాడా నే గొల్ల కన్నెనోయీ

నల్లని వాడా నే గొల్ల కన్నెనోయీ
పిల్లనగ్రోవుదు మా
నా యుల్లము రంజిల్లగా
నల్లని వాడా నల్లని వాడా

నీ తీయని పాటలకయి
రేతిరి నే నొంటిగ వచ్చితినీ
నా తనువూ మనసూ
నా మనికే నీది కదా
పిల్లన గ్రోవుదు మా
నా యుల్లము రంజిల్లగా
నల్లని వాడా

ఆకసానా మబ్బులనీ
చీకటులే మూగెననీ
నే నెరుంగ నయితినే
నీ తలపే వెలుంగాయే
పిల్లనగ్రోవుదు మా
నా యుల్లము రంజిల్లగా
నల్లని వాడా

మెరుపే నీ దూతిక అయి
వలపే నా నెచ్చెలి అయి
తోడితెచ్చె నీ దరికీ నాడూ
పండే నా నోములూ
పిల్లనగ్రోవుదు మా
నా యుల్లము రంజిల్లగా
నల్లని వాడా

నల్లని వాడా నే గొల్లకన్నెనోయీ
పిల్లన గ్రోవుదు మా
నా యుల్లము రంజిల్లగా
నల్లని వాడా